ప్రమాదకరంగా చెట్ల కొమ్మలు

బోథ్- నిర్మల్ రహదారిపై విరిగిపడ్డ చెట్ల కొమ్మలు

బోథ్, మే 17 : బోథ్-నిర్మల్ రహదారిపై కుచులాపూర్ క్రాస్ రోడ్డు సమీపంలో విరిగిపడ్డ చెట్ల కొమ్మలు ప్రమాదకరంగా మారాయి. రెండు రోజుల క్రితం ఈదురు గాలులతో కురిసిన భారీ వర్షంతో ఓ చెట్టు రోడ్డుపై విరిగిపడింది. అప్పటి నుంచి చెట్ల కొమ్మలు రోడ్డుపైన పడి ఉన్నాయి. రాత్రి సమయంలో వాహనాలు ఎదురెదురుగా వస్తున్న సమయంలో ప్రమాదాలు సంభవించే పరిస్థితులు నెలకొన్నాయి. రోడ్లు, భవనాల శాఖ అధికారులు స్పందించి చెట్ల కొమ్మలు తొలగించి ప్రమాదాలు నివారించాలని వాహనదారులు కోరుతున్నారు.

మండల సర్వసభ్య సమావేశం వాయిదా

ఇచ్చోడ, మే 17 : మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహించిన సర్వసభ్య సమావేశానికి కోరం లేకపోవడంతో వాయిదా వేస్తున్నట్లు ఎంపీడీవో లక్ష్మణ్ తెలిపారు. మళ్లీ సమావేశం నిర్వహిస్తామని తెలిపారు. సభ్యులు, అధికారులు సకాలంలో హాజరుకావాలని కోరారు.

డెంగీ నివారణపై అవగాహన

భీంపూర్, మే 17 : భీంపూర్ పీహెచ్‌సీ పరిధిలోని కరంజి(టీ), అర్లి(టీ) ఉప కేంద్రాల పరిధిలోని గ్రామాల్లో వైద్య సిబ్బంది శుక్రవారం డెంగీ నివారణపై అవగాహన కల్పించారు. ఇంట్లో, పరిసరాల్లో నీరు నిలువ ఉండకుండా చూసుకోవాలని వైద్యాధికారి నిఖిల్‌రాజ్ సూచించారు. కార్యక్రమంలో వైద్య సిబ్బంది గంగాధర్, జ్ఞానేశ్వర్, సుజాత, సవిత పాల్గొన్నారు.

జొన్నలను ఆరబెట్టి తీసుకురావాలి

బోథ్, మే 17 : బోథ్ మార్కెట్ యార్డు పరిధిలోని రైతులు తమ జొన్న పంటను నేరుగా మార్కెట్ యార్డులో మార్క్‌ఫెడ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సేకరణ కేంద్రంలోనే విక్రయించి ప్రభుత్వ మద్దతు ధరను పొంది లబ్ధిపొందాలని ప్రత్యేక శ్రేణి కార్యదర్శి మనోహర్ ఒక ప్రకటనలో తెలిపారు. జొన్నలను ఆరబెట్టి, శుభ్రపరిచి తీసుకొని రావాలని సూచించారు. దళారులను ఆశ్రయించి తక్కువ ధరకు విక్రయించి నష్టపోకూడదని తెలిపారు. దళారులు రైతుల నుంచి పంటను కొనుగోలు చేయవద్దని, ఎవరైనా కొనుగోలు చేస్తే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. రైతులు ఈ విషయంలో జాగ్రత్త ఉంటూ సహకరించాలని కోరారు.

నేడు మండలానికి ఎమ్మెల్యే రాక

తాంసి, మే 17 : మండల కేంద్రంలోని సబ్ మార్కెట్ యార్డుకు శనివారం బోథ్ ఎమ్మెల్యే జాదవ్ అనిల్ రానున్నారని బీఆర్ఎస్ మండల మాజీ కన్వీనర్ కృష్ణ రత్న ప్రకాశ్ ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 8.30 గంటలకు తాంసి సబ్ మార్కెట్ యార్డ్‌లో జొన్నల కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించి రైతుల సమస్యలు తెలుసుకుంటారని పేర్కొన్నారు. బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు హాజరుకావాలని కోరారు.

రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా కోరెల మహేందర్

నార్నూర్, మే 17 : తెలంగాణ మాదిగ హక్కుల దండోరా వ్యవస్థాపక అధ్యక్షుడు జన్ను కనకరాజ్ మాదిగ అధ్యక్షతన ఆ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా తనను ఎన్నుకున్నట్లు కోరల మహేందర్ తెలిపారు. మాదిగ సమాజాభివృద్ధికి తనవంతు కృషి చేస్తానని ఆయన పేర్కొన్నారు. రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా బాధ్యతను అప్పగించిన ఆ సంఘం కమిటీ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు.

ఆర్థిక సాయం

దస్తురాబాద్, మే 17 : మండల కేంద్రంలోని కుచనపెల్లి సురేశ్ చెందిన ఇంటి పైకప్పు ఈదురు గాలుల దాటికి రేకులు కొట్టుకుపోయి ధ్వంసం కావడంతో ఆ కుటుంబం రోడ్డున పడింది. శుక్రవారం మాజీ వార్డు సభ్యుడు నన్న రాజు కుమార్(కునాల్) స్పందించి బాధిత కుటుంబానికి అండగా నిలిచి రూ.5 వేలు ఆర్థిక సాయం అందజేశాడు. కార్యక్రమంలో విశ్వబ్రాహ్మణ సంఘం నాయకులు సత్తన్న, భూమన్న, సాగర్, తిరుపతి, రమేశ్ పాల్గొన్నారు.

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

బోథ్, మే 17 : బజార్‌హత్నూర్‌లోని 33కేవీ ఫీడర్‌లో మరమ్మతుల కారణంగా శనివారం బోథ్ మండలంలో విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని ఏఈ వెంకటేశ్ ఒక ప్రకటనలో తెలిపారు. బోథ్ మండలంలోని పొచ్చెర, సోనాల సబ్ స్టేషన్ పరిధిలోని గ్రామాలకు ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయడం జరుగుతుందని పేర్కొన్నారు. ఈ విషయాన్ని గమనించి వినియోగదారులు సహకరించాలని కోరారు.

కంది ఆదిలాబాద్ కేపీ పాల్..

మాట్లాడుతున్న బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు ఎన్రాల నగేశ్

ఎదులాపురం, మే 17 : ఆదిలాబాద్ ఎమ్మెల్యే పాయల్ శంకర్‌పై కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ఇన్‌చార్జి కంది శ్రీనివాస్ రెడ్డి ఆరోపణలు చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని, కంది శ్రీనివాస్ ఆదిలాబాద్ కేపీ పాల్ అని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు ఎన్రాల నగేశ్ అన్నారు. శుక్రవారం ఆదిలాబాద్‌లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎమ్మెల్యే పాయల్ శంకర్‌పై ఆరోపణలు చేస్తే ఉపేక్షించే ప్రసక్తి లేదని స్పష్టం చేశారు. శాసన సభ ఎన్నికల్లో కంది శ్రీనివాస్ రెడ్డి ఓటమిని జీర్ణించుకోలేక పోతున్నారన్నారు. సమావేశంలో బీజేపీ నాయకులు దినేశ్ మాటోలియా, గాటిక క్రాంతి కుమార్, మోహన్ అగర్వాల్, సురేందర్, రవి, రాజు, తదితరులు పాల్గొన్నారు.

ఉరేసుకొని యువతి ఆత్మహత్య

ఇంద్రవెల్లి, మే17 : ఇంద్రవెల్లి గ్రామ పంచాయతీ పరిధిలోని కొబ్బాయిగూడ గ్రామానికి చెందిన పెందూర్ సుమిత్ర(26) ఇంట్లో ఉరేసుకొని ఆత్మహత్య చేసుకున్నట్లు ఎస్ఐ దుబ్బాక సునీల్ తెలిపారు. కొబ్బాయిగూడ గ్రామానికి చెందిన పెందూర్ భీంరావ్, ఇంద్రబాయి దంపతులకు చెందిన సుమిత్ర నాలుగు నెలల నుంచి కడుపు నొప్పితో బాధపడుతుంది. కుటుంబ సభ్యులు పలు దవాఖానల్లో వైద్యం చేయించిన ఆరోగ్యం కుదుటపడలేదు. సుమిత్ర శుక్రవారం ఉదయం గోండ్‌గూడలో ఉంటున్న తమ దగ్గర బంధువుల ఇంటికి వచ్చింది. తన కడుపు నొప్పి తగ్గడం లేదని ఇంట్లో ఎవ్వరు లేని సమయంలో ఫ్యాన్‌కు ఉరి వేసుకుంది. గమనించిన బంధువులు వెంటనే సమిత్ర కుటుంబ సభ్యులకు సమాచారం అందించారు. ఈ విషయాన్ని తెలుసుకున్న ఎస్ఐ దుబ్బాక సునీల్ సంఘటన స్థలానికి చేరుకొని సుమిత్ర ఆత్మహత్యకు గల కారణలు అడిగి తెలుసుకున్నారు. సమిత్ర తండ్రి భీంరావ్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

PUBLIC NOTICE

General public are hereby informed that my client M/s.Shriram Finance Pvt.Ltd. Nirmal agreed to accord loan to Sri.Ajmir Gangadhar, S/o. Devoji, R/o.H.No.5-148/6, Sattanpalli Village, Khanapur Mandal, and Dist. Nirmal by mortgage of the schedule referred property. The above prospective loanee agreed to create first charge against schedule property mentioned below in favour of my client company. If any person having any title. claim, or objection of whatsoever nature may put forth their claims before me within **7 days** of this notice. The objections are raised afterwards shall be deemed to be "waived" and not binding on my client company and my client shall proceed further for according above loan by mortgage of the schedule property. Hence this Notice.

SCHEDULE PROPERTY

The Malgi Nos.5 AM, 5BM, 5CM, lies in Survey No.280/^B, its admeasuring area; 30x20=600.00 Sq.fts, equal to 66.66 sq.yds equal to 55.74 Sq.mtrs, situated at Maskapur of Khanapur Mandal, District Nirmal, within the limits of Registration Sub Dist. Khanapur and Registration Dist. Adilabad. **North:** Plot No.2, **South:** 25' wide Road, **East:** 20' wide Road, **West:** Malgi No.5 M.

Sd/- DR.S.LINGAIAH, Advocate
H.No.1-3-124/44, Gollapet Street, Nirmal Town & Dist, Cell:99126 04136

పాఠశాల పనులు పూర్తి చేయాలి

- నిర్మల్ కలెక్టర్ ఆశీష్ సంగ్వాన్
- అమ్మ ఆదర్శ పాఠశాల అభివృద్ధి పనులు పరిశీలన

సోన్ : పాఠశాల అభివృద్ధి పనుల వివరాలు అడిగి తెలుసుకుంటున్న కలెక్టర్ ఆశీష్ సంగ్వాన్

సోన్, మే 17 : అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీల ఆధ్వర్యంలో చేపడుతున్న పనులను నిర్ణీత గడువులోపు పూర్తి చేయాలని కలెక్టర్ ఆశీష్ సంగ్వాన్ సంబంధిత అధికారులను ఆదేశించారు. శుక్రవారం నిర్మల్ మండలం కొండాపూర్ గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో కొనసాగుతున్న అభివృద్ధి పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ జూన్ 5వ తేదీలోపు విద్యుత్, తాగునీరు, మరుగుదొడ్లు, స్లాబ్ మరమ్మతులు, గోడల పనులు పూర్తి చేయాలని ఆదేశించారు. పనులు పూర్తి చేయకముందు, పూర్తయిన తర్వాత సంబంధిత ఫొటోలతో కూడిన వివరాలను నివేదిక రూపంలో పొందుపర్చాలన్నారు. పనుల అభివృద్ధికి మహిళా సంఘాల సహకారం తీసుకోవాలని సూచించారు.

ధాన్యం కొనుగోలు కేంద్రం పరిశీలన...

రత్నాపూర్‌కాండ్లీ గ్రామంలోని ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని కలెక్టర్ పరిశీలించారు. కొనుగోలు కేంద్రాల వద్ద రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా వసతులు కల్పించాలని అధికారులను ఆదేశించారు. అకాల వర్షాలకు ధాన్యం తడవకుండా ఉండేందుకు రైతులకు సరిపడినన్ని టార్పాలిన్లు అందుబాటులో ఉంచాలన్నారు. సంచుల కొరత లేకుండా చూడాలన్నారు. కేంద్రాల వద్ద ధాన్యం వివరాలను ఎప్పటికప్పుడు ట్యాబ్‌లో నమోదు చేయాలని ఆదేశించారు. కార్యక్రమంలో డీఈవో రవీందర్‌రెడ్డి, పౌర సరఫరాల శాఖ డీఎం శ్రీకళ, జిల్లా సహకార శాఖ అధికారి నర్సయ్య, ఎంపీడీవో గజానంద్, సంబంధిత శాఖల అధికారులు, మహిళా సంఘాల సభ్యులు, రైతులు పాల్గొన్నారు.

పనులు పూర్తి చేయాలి

లక్ష్మణచాంద, మే 17 : పాఠశాలలు పునఃప్రారంభించేలోగా అమ్మ ఆదర్శ పాఠశాల పనులు పూర్తి చేయాలని నిర్మల్ కలెక్టర్ ఆశీష్ సంగ్వాన్ అధికారులను ఆదేశించారు. పీచర గ్రామంలోని ఉన్నత పాఠశాలలో చేపడుతున్న పనులను, ధాన్యం కొనుగోలు కేంద్రాలను పరిశీలించారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో రైతులకు ఇక్కట్లు కలుగకుండా చూడాలని సంబంధిత అధికారులకు సూచించారు. ఆయన వెంట జిల్లా విద్యాశాఖ అధికారి రవీందర్ రెడ్డి, తహసీల్దార్ జానకి, మండల వ్యవసాయాధికారి ప్రవీణ్‌కుమార్ ఉన్నారు.

వేర్వేరు చోట్ల విద్యుదాఘాతంతో ఇద్దరు మృతి

ఎదులాపురం, మే 17 : ఆదిలాబాద్ రూరల్ మండలం లింగుగూడ గ్రామ పంచాయతీ కార్మికుడు పూసం ఉద్దవ్(38) విద్యుత్ స్తంభం ఎక్కి బల్బు పెడుతున్న క్రమంలో విద్యుత్ సరఫరా కావడంతో మృతి చెందినట్లు రూరల్ ఏఎస్ఐ సునీత తెలిపారు. పంచాయతీ కార్యదర్శి గ్రామంలో బల్బులు పెట్టమని చెప్పారు. దీంతో మధ్యాహ్నం 1 గంటకు విద్యుత్ స్తంభం ఎక్కి బల్బులు పెడుతున్న క్రమంలో విద్యుత్ సరఫరా కావడంతో షాక్ తగిలి స్తంభంపై నుంచి కింద పడిపోయాడు. గమనించిన స్థానికులు 108లో రిమ్స్‌కు తరలించారు. చికిత్స పొందుతూ మృతి చెందినట్లు ఏఎస్ఐ తెలిపారు. భార్య రుక్మిణి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పేర్కొన్నారు.

రూ.25 లక్షలు..కుటుంబంలో ఒకరికి ఉద్యోగం

విద్యుత్ షాక్‌తో మృతి చెందిన పూసం ఉద్దవ్ కుటుంబానికి నష్టపరిహారం కింద రూ.25లక్షలు ఇవ్వాలని సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు బొజ్జ ఆశన్న ఒక ప్రకనటలో డిమాండ్ చేశారు. అలాగే కుటుంబంలో ఒకరికి ఉద్యోగం ఇవ్వాలని కోరారు.

ఎదులాపురం, మే 17 : మావల పోలీస్ స్టేషన్ పరిధిలోని సాయినగర్‌లో విద్యుదాఘాతంతో తాపి మేస్త్రి మృతి చెందినట్లు ఎస్ఐ విష్ణువర్ధన్ తెలిపారు. బోథ్ మండలం కౌట(బీ) గ్రామానికి చెందిన బిక్క రత్నకర్(24) పట్టణంలోని సాయినగర్‌లో తాపిమేస్త్రీ పనులు చేస్తుంటాడు. బాత్రూంపైన స్లాబ్ కోసం ఇనుప రాడ్లు అమరుస్తున్న క్రమంలో పైనున్న విద్యుత్ తీగలకు తగిలి విద్యుదాఘాతానికి గురయ్యాడు. వెంటనే అతడిని రిమ్స్‌కు తరలించగా అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

ఘనంగా రోజ్‌గార్ దివస్



మాట్లాడుతున్న ఏపీవో భీంరావ్

ఇచ్చోడ, మే 17 : ఇచ్చోడ, సిరికొండ మండలాల్లో శుక్రవారం రోజ్‌గార్ దివస్ ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఇచ్చోడ ఏపీవో భీంరావ్ మాట్లాడుతూ జాబ్‌కార్డు ఉన్న ప్రతి ఒక్కరూ ఉపాధి హామీ పనులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఎండల దృశ్య ఉదయం, సాయంత్రం సమయాల్లో పనులు చేయాలని సూచించారు. కార్యక్రమంలో ఏపీవో నరేందర్ గౌడ్, ఎఫ్ఏ గణేశ్, టీఏ సుభాష్, మోహన్ పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి శిక్షణలో పాల్గొన్న ఉపాధ్యాయులు

నిర్మల్ అర్బన్, మే 17 : హైదరాబాద్‌లో రెండు రోజుల పాటు నిర్వహించిన తెలంగాణ ఉపాధ్యాయ సంఘం (తపస్) రాష్ట్ర అభ్యాసవర్గలో జిల్లాకు చెందిన పలువురు సంఘ బాధ్యులు శిక్షణలో పాల్గొన్నారు. ఈ శిక్షణలో సమాజంలో ఉపాధ్యాయుడి పాత్ర, విద్య ఆధారంగా జాతి నిర్మాణం, దేశ భక్తి, నూతన జాతీయ విద్యావిధానం, ఆదర్శ ఉపాధ్యాయుడు, విద్యార్థుల నిర్మాణంలో ఉపాధ్యాయుల పాత్ర వంటి అంశాలపై శిక్షణ ఇచ్చినట్లు తెలిపారు. ఈ శిక్షణకు జిల్లా బాధ్యులు టీ నవీన్, రాజేశ్వర్, అజయ్, దత్తురాం పటేల్, రవీందర్ హాజరయ్యారు.

శిక్షణలో పాల్గొన్న ఉపాధ్యాయులు

లారీలు ఢీ : డ్రైవర్ మృతి

ఎదులాపురం,మే 17 : రెండు లారీలు ఢీ కొన్న ప్రమాదంలో డ్రైవర్ మృతి చెందిన ఘటన శుక్రవారం తెల్లవారుజామున మావల సమీపంలోని జాతీయ రవాదారిపై చోటు చేసుకుంది. నిర్మల్ వైపు వెళ్తున్న లారీని ఓవర్‌టెక్ చేసే క్రమంలో మరో లారీ వెనుక నుంచి ఢీ కొంది. ఈ ప్రమాదంలో మహారాష్ట్ర నాందేడ్ జిల్లా ఇన్వర్డ్ తాలూకా ధనోరకు చెందిన లారీ డ్రైవర్ షేక్ అజీమ్(37)కు తీవ్ర గాయలయ్యాయి. స్థానికులు సమాచారం మేరకు 108లో రిమ్స్‌కు తరలించారు. చికిత్స పొందుతూ మృతి చెందినట్లు మావల ఎస్ఐ విష్ణువర్ధన్ తెలిపారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పేర్కొన్నారు.

చోరీ కేసులో రెండు నెలల జైలు

ఎదులాపురం, మే 17 : దొంగతనం చేసిన కేసులో నేరస్తునికి రెండు నెలల జైలు శిక్ష విధిస్తూ ఆదిలాబాద్ పీసీఆర్ కోర్టు న్యాయమూర్తి దుర్గారాణి శుక్రవారం తీర్పు నిచ్చినట్లు లైజన్ అధికారి గంగాసింగ్ తెలిపారు. తలమడుగు మండలం సుంకిడి గ్రామంలోని అయ్యప్ప స్వామి ఆలయంలో మార్చి 25వ తేదీన హుండీ చోరీ జరిగింది. ఈ కేసులో తలమడుగు ఎస్ఐ ధనశ్రీ మహారాష్ట్రకు చెందిన డీ రాజేశ్వర్‌ను అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు. చార్జిషీట్ దాఖలు చేసిన అనంతరం సీడీవో సంతోష్ ఎనిమిది మంది సాక్షులను ప్రవేశపెట్టగా పీపీ నవీన్‌కుమార్ వారిని విచారించి నేరం రుజువైంది. దీంతో పీసీఆర్ కోర్టు న్యాయమూర్తి దుర్గారాణి రెండు నెలల జైలు శిక్ష విధించినట్లు పేర్కొన్నారు.

19 మంది అరెస్టు

సోన్, మే 17: న్యూవెల్మల్ గ్రామ శివారులోని మామిడి తోటలో, బొప్పారం గ్రామ శివారులో పేకాటాడుతున్న రెండు వేర్వేరు బృందాలను పోలీసులు పట్టుకొని వారి వద్ద నుంచి రూ. 65,200 నగదును స్వాధీనం చేసుకున్నారు. డీఎస్పీ గంగారెడ్డి సూచనతో సోన్ సీఐ నవీన్ నేతృత్వంలో సోన్ మండలంలో శుక్రవారం సాయంత్రం పేకాటాడుతున్న బృందాలపై ఎస్ఐ రవీందర్‌తో కూడిన టీం దాడి చేశారు. న్యూవెల్మల్‌లో 11 మంది వద్ద రూ. 53,200, బొప్పారం శివారులో ఎనిమిది మంది వద్ద రూ.12వేల నగదును స్వాధీనం చేసుకున్నట్లు పోలీసులు తెలిపారు. డీఎస్పీ గంగారెడ్డి సోన్ సీఐ నవీన్, పోలీసుల బృందాన్ని అభినందించారు.

చికిత్స పొందుతూ ఒకరి మృతి

భైంసాటౌన్, మే 17 : కుంటాల మండలం కల్లూరు గ్రామానికి చెందిన ఆర్ గణేశ్ (44) చికిత్స పొందుతూ మృతి చెందాడు. రూరల్ ఎస్ఐ శ్రీకాంత్ వివరాల ప్రకారం.. గురువారం ఎదురెదురుగా ఢీ కొన్న ఐచర్ వాహనాలు రోడ్డు పక్కనే ఉండగా వాటిని గమనించకుండా రోడ్డుపై నిలిచి ఉన్న ఐచర్‌ను గణేశ్ ద్విచక్రవాహనంపై వెళ్తు ఢీ కొన్నాడు. ఈ ప్రమాదంలో తీవ్ర గాయాలయ్యాయి. భైంసా వైద్యుల సలహా మేరకు మెరుగైన చికిత్స కోసం హైదరాబాద్‌కు తరలించగా అక్కడ చికిత్స పొందుతూ శుక్రవారం మృతి చెందినట్లు ఎస్ఐ తెలిపారు. మృతునికి భార్య, ముగ్గురు పిల్లలు ఉన్నారు. కుటుంబీకుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

హైపర్ టెన్షన్ డే

ఇచ్చోడ, మే 17 : మండల కేంద్రంలో వరల్డ్ హైపర్ టెన్షన్ డే శుక్రవారం నిర్వహించారు. డాక్టర్ సాగర్ ప్రజలకు బీపీ పరీక్షలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అధిక రక్తపోటు హైపర్ టెన్షన్‌తో అవుతుందన్నారు. అధికంగా కొవ్వు, ఉప్పు ఉండే ఆహార పదార్థాలను తీసుకోకుండా ఉన్నట్లయితే హైపర్ టెన్షన్‌ను నియంత్రించవచ్చన్నారు. ప్రతి రోజూ 30 నిమిషాలు నడవాలని, ధ్యానం అలవాటు చేసుకోవాలని సూచించారు. 30 సంవత్సరాలు పైబడిన వారు నెలకోసారి బీపీ పరీక్షలు చేయించుకోవాలన్నారు. కార్యక్రమంలో వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

ఆకుకూరగాయల ఆహారాన్ని తీసుకోవాలి

సోన్, మే 17: గర్భిణులు ఆకుకూరగాయలైన పాలకూర, తోటకూర ఉన్న ఆహారాన్ని తీసుకుంటే పుట్టబోయే బిడ్డ బాగా పుడుతారని డిప్యూటీ డీఎం హెచ్‌వో రాజేందర్ అన్నారు. శుక్రవారం నిర్మల్ మండలం ముజ్గి పీహెచ్‌సీలో గర్భిణులు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, ఏ విధమైన ఆహారాన్ని తీసుకోవాలో వారికి అవగాహన కల్పించారు. కార్యక్రమంలో మెడికల్ ఆఫీసర్ సౌమ్య, ల్యాబ్ టెక్నీషియన్ మాధవ్, స్టాఫ్ నర్సు స్వర్ణ, ఫార్మాసిస్టు కృష్ణ, ఆశ కార్యకర్తలు, సిబ్బంది పాల్గొన్నారు.

19న సీనియర్ నెట్ బాల్ జిల్లా స్థాయి ఎంపిక పోటీలు

ఎదులాపురం, మే 17 : ఆదిలాబాద్‌లోని ఎస్ఆర్ డీజే పాఠశాలలో జిల్లా నెట్ బాల సంఘం ఆధ్వర్యంలో ఆదివారం ఉదయం 10 గంటలకు సీనియర్ నెట్ బాల్ జిల్లా పురుషుల, మహిళా జట్లను ఎంపిక చేయనున్నట్లు ఆ సంఘం అధ్యక్ష, కార్యదర్శులు అజయ్, గౌతమ్ ఒక ప్రకటనలో తెలిపారు. పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయుడు రూపేశ్‌కు రిపోర్ట్ చేయాలని పేర్కొన్నారు.

నాణ్యమైన విత్తనాలు అందించాలి

బోథ్, మే 17 : వానకాలం సీజన్‌లో రైతులకు ప్రభుత్వ సర్టిఫాయిడ్ నాణ్యమైన పత్తి, సోయాబిన్ విత్తనాలు అందించాలని రైతు స్వరాజ్య వేదిక జిల్లా అధ్యక్షుడు సంగెపు బొర్రన్న అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో రైతులతో కలిసి ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా సరిహద్దులో మహారాష్ట్ర ఉండడంతో నకిలీ విత్తనాలు వచ్చే అవకాశం ఉందన్నారు. రైతులు తీసుకునే విత్తనాల రకాలు రాసి 659, మనిమేకర్, ప్లాటినం, చంద్రగోల్డ్, రాసి 797, సోయాబిన్‌లో గ్రీన్ గోల్డ్, ఈగల్ వివిధ రకాలైన విత్తనాలు రైతులకు భరోసా ఉండే విధంగా, విత్తనాలు తీసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ప్రభుత్వం దూరదృష్టితో ఆలోచించి రైతులకు సర్టిఫాయిడ్ చేసిన విత్తనాలను అందించినట్లయితే వారు ఆర్థికంగా ఎదిగే అవకాశం ఉందన్నారు. విత్తన రాయితీ చట్టాన్ని అమలు చేయాలని కోరారు. సమావేశంలో రైతులు రాజేశ్వర్ రెడ్డి, నారాయణ, స్వామి, నవీన్ పాల్గొన్నారు.

వైద్య విద్యార్థులకు శిక్షణ తరగతులు

వైద్య విద్యార్థులను సన్మానిస్తున్న వైద్యులు

భైంసా, మే 17 : భైంసాలోని ఆరాధన ఆయుర్వేద వెల్‌నెస్ సెంటర్‌లో వైద్య విద్యార్థులకు ఐదు రోజుల పాటు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా చైర్మన్ డాక్టర్ రాజారెడ్డి మాట్లాడుతూ వైద్య విద్యార్థులకు ప్రత్యేకంగా పంచకర్మల పద్ధతులను స్వయంగా చేసి పరిశీలించి చక్కగా అనుభవాన్ని సాధించి తమ సర్వీసుల ద్వారా ఆయుర్వేదం గురించి ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు. అనంతరం శిక్షణ పొందిన వైద్యులను అభినందించారు. కార్యక్రమంలో డాక్టర్ రవినాయక్, డాక్టర్ సారంగపాణి, తదితరులు పాల్గొన్నారు.

ఆధ్యాత్మిక మార్గాన్ని అలవర్చుకోవాలి

ఇచ్చోడ, మే 17 : ప్రతి ఒక్కరూ ఆధ్యాత్మిక మార్గాన్ని అలవర్చుకోవాలని బోథ్ ఎమ్మెల్యే జాదవ్ అనిల్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని విఠలేశ్వర ఆలయంలో వారం రోజులుగా జరుగుతున్న అఖండ హరినామ సప్తాహ ముగింపు కార్యక్రమానికి ఆయన హాజరై మాట్లాడారు. ఆధ్యాత్మిక చింతనతోనే మానసిక ప్రశాంతత లభిస్తుందన్నారు. చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ తుల శ్రీనివాస్, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, భక్తులు పాల్గొన్నారు.

పూజలు చేస్తున్న బోథ్ ఎమ్మెల్యే జాదవ్ అనిల్

సమస్యలు పరిష్కరించాలి

జైనథ్(బేల), మే 17 : బడులు ప్రారంభానికి ముందే విద్యార్థులకు పాఠ్య పుస్తకాలతో పాటు యూనిఫాంలను అందించాలని యూటీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి అశోక్ అన్నారు. శుక్రవారం బేలలోని ఎమ్మార్సీ భవనంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎన్నికల్లో విధులు నిర్వహించిన ఉపాధ్యాయులకు రెమ్యూనేషన్ వెంటనే విడుదల చేయాలని కోరారు. ఎన్నికల విధులు నిర్వహిస్తున్న ఉపాధ్యాయులపైన నారాయణ ఖేడ్ ఆర్డీవో పోలీసుల చేత లాఠీచార్జి చేయించారన్నారు. అతనిపై ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. సమావేశంలో జిల్లా అధ్యక్షుడు స్వామి, కార్యదర్శి శివన్న, సోషల్ మీడియా కన్వీనర్ కొల్లూరు శంకర్, బేల మండలాధ్యక్షుడు జయకర్ పాల్గొన్నారు.

ఉపాధ్యాయ వృత్తి ఉన్నత మైంది

మాట్లాడుతున్న ఎమ్మెల్సీ రఘోత్తం రెడ్డి

నిర్మల్ చైన్‌గేట్, మే 17: సమాజంలో భావి భారత పౌరులను తీర్చిదిద్దే గురుతర బాధ్యత ఉపాధ్యాయులదే అని ఉపాధ్యాయ వృత్తి ఉన్నతమైనదని ఎమ్మెల్సీ రఘోత్తంరెడ్డి అన్నారు. నిర్మల్ పీఆర్టీయూ జిల్లా శాఖ ఆధ్వర్యంలో జిల్లాలోని వివిధ మండలాల్లో గత మార్చి, ఏప్రిల్, మే నెలల్లో ఉద్యోగ విరమణ పొందిన ఉపాధ్యాయులను సన్మానించి జ్ఞాపికలు అందజేశారు. కార్యక్రమంలో పీఆర్టీయూ టీఎస్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు తోట నరేంద్రబాబు, బీవీ రమణారావు, జిల్లా, మండల బాధ్యులు పాల్గొన్నారు.

విద్యార్థులు లక్ష్యంతో చదువుకోవాలి

విద్యార్థులను అభినందిస్తున్న మోహన్ రావు పటేల్

భైంసా, మే 17: విద్యార్థులు లక్ష్యంతో చదువుకోవాలని ప్రజా ట్రస్ట్ చైర్మన్ మోహన్ రావు పటేల్ అన్నారు. శుక్రవారం పట్టణంలోని శ్రీ సరస్వతి శిశు మందిర్ సుభద్ర వాటికలో 10/10 జీపీఏ సాధించిన విద్యార్థులను అభినందించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు దేవేందర్, తదితరులు పాల్గొన్నారు.

ద్విచక్ర వాహనం అదుపు తప్పి ఒకరి మృతి

పెంబి, మే 17: ఖానాపూర్ మండలం అడవి సారంగాపూర్ గ్రామానికి చెందిన సీడాం సోనేరావ్ (57) శుక్రవారం పెంబి మండలం గుమ్మెనఎంగ్లాపూర్ గ్రామంలో బంధువుల ఇంటికి వెళి శుక్రవారం సాయంత్రం తిరుగు ప్రయాణంలో పెంబి శివారులోని మూలమలుపు వద్ద ద్విచక్రవాహనం అదుపుతప్పడంతో కిందపడ్డాడు. తలకు తీవ్రంగా గాయమై అక్కడికక్కడే మృతి చెందాడు. కుటుంబ సభ్యుల ఫిర్యాధు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ శంకర్ తెలిపారు.

అన్ని రంగాల్ల